# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



వికారాబాద్ బ్యూరో 23 జనవరి ప్రజా పాలన : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ కల్పించాలని పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషికి వినతి పత్రం అందజేశామని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ పి ఆనంద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కొరకు భారతీయ జనతా పార్టీ నాయకత్వంతో మాట్లాడి ఒప్పించాలని తెలిపారు. గత 28 సంవత్సరాలుగా ఎంఎస్పి ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎన్నో ఉద్యమాలు చేశామని స్పష్టం చేశారు.కాశ్మీర్ అంశానికి సంబంధించిన ఆర్టికల్ 370 ని రద్దు చేసిన విధంగా ఎస్సీ వర్గీకరణ చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ మొదటిసారి ప్రభుత్వంలోకి రాకముందే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ సాధించి పెడతామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ బిజెపి పార్టీకి గుండెకాయ లాంటిదని అన్నారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సూచించిన అంత్యోదయ సూత్రం అనుసరించి సమాజంలో అసమానతలు లేని సమాజాన్ని చూడాలన్నారని తెలిపారు. బిజెపి మొదటి నుండి ఎంఆర్పిఎస్ చేస్తున్న పోరాటానికి మద్దతు తెలుపుతుందన్నారు. ప్రతి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా బిజెపి మేనిఫెస్టోలో పెడుతూ వస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ పెద్దల అంతర్గత సమావేశాల్లో కూడా ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందేనని పలు వార్త కథనాల్లో వచ్చిందని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన బిజెపి పెద్దలే కాకుండా జాతీయస్థాయిలో బిజెపి పెద్దలలో ప్రముఖులైన ఎంతో మంది ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వివిధ సందర్భాల్లో మాట్లాడాన్నారు. అయినప్పటికీ కేంద్రంలో గత ఎనిమిది ఏళ్లుగా పైగా అధికారంలో ఉండి కూడా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో జాప్యం జరుగుతుండడం వల్ల మాదిగలు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారని తెలిపారు. విద్య ఉద్యోగాల్లో అనేకంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తమరు చొరవ తీసుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మీ క్యాబినెట్లో మాట్లాడి ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంట్ ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకై చట్టబద్ధత కల్పించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు అన్నపూర్ణ, సీనియర్ నాయకులు అప్పగల్ల రమేష్ మాదిగ, మహిళా నాయకురాలు పుష్పలత, పద్మమ్మ, మహాజన సోషలిస్టు పార్టీ వికారాబాద్ పట్టణ ఇన్చార్జి మల్లేష్ ,ఎమ్మార్పీఎస్ కులకచ్చర్ల మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మహాజన సోషలిస్ట్ పార్టీ పెద్దెముల్ మండల్ సీనియర్ నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం రోజున అంబేద్కర్ ఫోటో ఖచ్చితంగా పెట్టాలి

**అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శి బేగరి మహేష్, జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం**




చేవెళ్ల జనవరి 23 (ప్రజాపాలన): ప్రభుత్వ విద్యాసంస్థలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గణతంత్ర దినోత్సవం రోజు జాతీయ జెండా ఎగరవేసే ప్రతి దగ్గర అంబేద్కర్ చిత్రపటాన్ని కచ్చితంగా పెట్టాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శి బేగరి మహేష్ అన్నారు. ఈ మేరకు ఆదేశాలు ఇవ్వాలంటూ సోమవారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం 1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు దేశ పరిపాలన రాజ్యాంగం ఆధారంగా జరుగుతుందని పేర్కొన్నారు. కానీ ఆ రాజ్యాంగం రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ సందర్భంగా అనేక చోట్ల అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రాజ్యాంగ రచయితను సమాజానికి దూరం చేస్తున్నారన్నారు. ఇది సమాజంలో ఆరోగ్యకర పరిణామం కాదని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని, ఆయనను భారత సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కావున జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థల తో పాటు జాతీయ పతాకం ఎగరవేసే అన్నిచోట్ల కచ్చితంగా అంబేద్కర్ గారి చిత్రపటాన్ని ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ జెడి.రమేష్, మహిళా నాయకురాలు పెద్దేటి జ్యోతి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం నేతాజీ సుభాష్ చంద్రబోస్



రాయికల్, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలంలోని కొత్తపేట, మహితాపూర్, రామాజీపేట మరియు వివిధ గ్రామలలో గ్రామ పంచాయతిల ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఐ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగిరెడ్డి రఘుపతి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో జన్మించిన సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా బ్రిటీషు వారితో ధైర్యంగా పోరాడి ధీటుగా ఎదుర్కొంటూ, వారినిముప్పుతిప్పలు పెట్టడమే కాకుండ 'ఆజాద్ హింద్ ఫౌజ్ 'అనే సంస్థను ఏర్పాటు చేసి బ్రిటీషు వారిపై తిరుగుబాటు చేశాడని, బోస్ చేసిన పోరాటపటిమను జయంతి ఉత్సవాల ద్వారా గుర్తు చేయడం వల్ల యువతలో దేశభక్తి, జాతీయ భావాలు మరింత పెంపొందుతాయని ఆయన యువతకు ఆదర్శనీయమని అన్నారు. కొత్తపేట గ్రామ ఉపసర్పంచ్ కాటిపల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుణ్యభూమికోసం పరితపించి భారత దేశ స్వాతంత్రం కోసం పోరాడిన దేశభక్తుడని ఆయన మన భారతదేశానికి చేసిన సేవలను స్మరించు కుందామని తెలిపారు. ఆయా గ్రామాల కార్యక్రమాలలో గ్రామాల సర్పంచులు, గ్రామాల యువజన సంఘ సభ్యులు, యువకులు, ఐ కేర్ ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కుల బంధువులకు ఆహ్వానం



జన్నారం, జనవరి 22, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పాత కమ్యూనిటీ భవనంలో ఈనెల 29న పద్మశాలి కుల బంధువులకు ఆహ్వానం జరుగుతుందని సోమవారం తెలంగాణ సింగరేణి పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చిలివేరి సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశాలి నూతన వధూవరుల పరిచయ వేదిక ఉంటుందని ఆయన తెలిపారు. ఆ సంఘం పరిచయ వేదికకు ముఖ్య అతిథులుగా శ్రీరాంపూర్ జిఎం జి సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర, జిల్లా పద్మశాలి నాయకులు హాజరవుతున్నారన్నారు. మంచిర్యాల జిల్లా పరిసర ప్రాంతాల పద్మశాలి కుల బంధువులు పిల్లల వివాహం చేయాలని భావిస్తున్న తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పరిచయ వేదికను జయప్రదం చేయాలని కోరారు. వధూవరుణ వేదిక ఖర్చుల నిమిత్తం 1,116 రూపాయలు చెల్లించాలని ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ పరిచయ వేదికలో కోఆర్డినేటర్ సిరిపురం రవీందర్, మునుకుంట్ల రాజేశం, మంచిర్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు శెట్టిపల్లి గంగయ్య, ఆడెపు లక్ష్మీనారాయణ, శెట్టిపల్లి సత్తన్న, పట్టణ అధ్యక్షులు బాలిన మధు, బొద్దున లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## బంటి పాదయాత్ర రెండో రోజుకు స్వాగతించిన ప్రజల ఆదరణ



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 23 ప్రజాపాలన ప్రతినిధి: యాచారం మండలం మేడిపల్లి మల్కిస్ కూడా తాడిపర్తి గ్రామాలలో సందర్శించి బంటి మాట్లాడుత రాష్ట్రంలో ఏదైనా ఉంటే ప్రజా సమస్యల పైన నిరంతరం పనిచేస్తున్నటువంటి పార్టీ బిఆర్ఎస్ రాష్ట్ర ముఖ్యమంత్రి పథకాలు అందించినటువంటి ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉందని రేపు రాబోయే రోజుల్లో మరింత పార్టీని ప్రతిష్ట చేసే విధంగా కృషి చేస్తామని బట్టి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ పాదయాత్ర 67 రోజులు ప్రజలకు అనుసంధానంగా ఉండే విధంగా ఉంటాయని ఆయన తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యాచారం మండలం పరిధిలోని అన్ని మండలాలలో సమస్యలు తీర్చే విధంగా కృషి చేస్తామని అదేవిధంగా గడపగడపకు తిరుగుతున్న ప్రజా సమస్యలపై తెలుసుకుంటున్న ప్రశాంత్ రెడ్డి పాదయాత్రలో భాగంగా. మేడిపల్లి గ్రామంలో యువతకు ప్రాధాన్యత ఇస్తూ క్రీడా సామాగ్రి యువతకు అందించారు. అదేవిధంగా. అక్టోబర్ 2 న తాడుపర్తి గ్రామంలో అకాల కురిసిన వర్షాలకు కుంటలు నిండిన సందర్భంలో అక్కడున్న స్థానికంగా మైనార్టీ కుటుంబానికి చెందిన నలుగురు పిల్లలు నిండిన కుంటలో పడి చనిపోవడంతో జరిగింది. గడపగడపకు తిరుగుతున్న ప్రశాంత్ రెడ్డి వారి కుటుంబాన్ని గుర్తించి వారికి ఆర్థిక సహాయం లక్ష రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు యువజన నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎంతో మంది అభిమానించే బంటి ఫోర్స్ పార్టీ కార్యకర్తలకు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ,

## నూతనంగా ఏర్పాటు చేసిన వీధి వ్యాపారస్తుల మార్కెట్ ప్రారంభం





మధిర జనవరి 23 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు వీధి వ్యాపారస్తులమెయిన్ రోడ్ లో గల ప్రభుత్వం చూపెట్టిన స్థలంలో మున్సిపాలిటీ ప్రక్కన ఏర్పాటుచేసిన వీధి వ్యాపారస్తుల స్థలం షాప్ నెంబర్ 24 నెంబర్లు కాసిన నెములయ్య గాజులు కొట్టు పాన్ షాప్ నాయి బ్రాహ్మణు హేయిర్ కటింగ్ నెంబర్ 38 అలాగనే జ్యూస్ పాయింట్ షాప్ నెంబర్ 19 గాజులు కొట్టు షాప్ నెంబర్ 21 సామాన్లు ఎల్లమ్మ ఉప్పలమ్మ షాప్ నెంబర్ 9 అదేవిధంగా బటాని చిప్స్ ఫ్యాన్సీ ఐటెం షాప్ నెంబర్ 5 షాప్ నెంబర్ 4 ఎల్లమ్మ ఉప్పలమ్మ సామాన్లు ఈరోజు మంచి రోజు కావటం ప్రారంభించిన చిరు వ్యాపారస్తులు అధ్యక్షులు సభ్యులు కలిసి ప్రారంభించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో వీధి వ్యాపారస్తులకు స్థలం చూపెట్టి బతుకుదెరువులో ధైర్యం ఇచ్చి వ్యాపారం చేసుకున్నందుకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకు మున్సిపల్ చైర్మన్ మొండితోక లత ధన్యవాదాలు తెలుపుతూ వీధి వ్యాపారస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదిమూలం పుల్లారావు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు పుణ్యవతి సరస్వతి నెములయ్య మేర సూరి నారాయణ సుబ్బలక్ష్మి శ్రీను కృష్ణ కృష్ణ మహేష్ పలువురు చిరు వ్యాపారస్తు సభ్యులు పాల్గొన్నారు

**హిందుస్థాన్ బయో సైన్సెస్ లిమిటెడ్**

ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా, ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171, వెబ్సైట్: www.hindustanbiosciences.in, ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

**నోటీస్**

విషయం: సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 29 క్రింద బోర్డు సమావేశం వర్తమానం

యూనిట్: హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ (స్క్రిప్ కోడ్: 532041)

పై విషయానికి రిఫరెన్స్గా ఎక్స్ఛేంజికి ఇలా తెలియజేయబడుతుంది. దిగువ వాటిని పరిశీలించేందుకు మెస్సర్స్ హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు సమావేశం మంగళవారం 31 జనవరి, 2023న మధ్యాహ్నం 02.00 గం.లకు ప్లాట్ నెం.31, సాగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034లోని కంపెనీ నమోదిత కార్యాలయంలో జరుగుతుంది.

1. 31-12-2022తో ముగిసిన మూడు నెలల కాలానికి కంపెనీ యొక్క ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు.
2. 31-12-2022తో ముగిసిన మూడు నెలల కాలానికి పరిమితం చేయబడిన సమీక్ష నివేదిక.
3. కంపెనీ యొక్క నాన్ ఎగ్జిక్యూటివ్ నాన్ ఇండిపెండెంట్ డైరెక్టర్ శ్రీ వరుణ్ వర్మ జంపెన (DIN:00515430) రాజీనామాను ఆమోదించుటకు.
4. అధ్యక్షుని అనుమతితో ఏ ఇతర వ్యవహారమైనా.

హిందుస్తాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ తరపున
సం/-
వెంకట రామ మోహన్ రాజు జంపెన
మేనేజింగ్ డైరెక్టర్
(DIN:00060800)

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే, మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
— డా. బి.ఆర్ అంబేద్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్కు వచ్చే లాభాలను మెంబర్స్కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్